జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 2 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 110 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516



శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

ఆక్రమణలు రూపుమాపు



హైదరాబాద్

నగరంలోని మియాపూర్ భూముల్లో ఆక్రమణలను తొలగించేందుకు రెవెన్యూ అధికారులు కొత్త సాంకేతికతను వినియోగించనున్నారు. సాంకేతిక పరికరాల ద్వారా అవి నిర్మించిన కాలాన్ని లెక్కగట్టనున్నారు. నిర్మాణ కాలాన్ని విశ్లేషించి వాటిల్లో తక్షణం తొలగించేవాటిపై నిర్ణయం తీసుకోనున్నారు. మియాపూర్‌లోని ప్రశాంత్‌నగర్ సమీపంలో సర్వే నంబరు 100, 101లలో 550 ఎకరాల భూములుండగా.. అందులో 400 ఎకరాలు ఖాళీగా ఉన్నాయి. మిగిలిన 150 ఎకరాల్లో 70శాతం వరకూ ఆక్రమణలున్నాయి. అవి ప్రభుత్వానివేనని తెలిసినా కొందరు నిర్మాణాలు చేపట్టారు. మరికొందరు నెలల క్రితం రేకుల షెడ్లు, పక్కా ఇళ్లు కట్టుకున్నారు. ప్రస్తుతానికి నిర్మాణాలను కూల్చివేయబోమంటూ అధికారులు ప్రకటించినా.. కొద్దిరోజుల తర్వాత సర్కారు భూముల్లోని ఇళ్లు, షెడ్లు, దుకాణాలన్నింటిని సర్వే చేయనున్నారు.

రూ.కోట్ల విలువైన మియాపూర్ ప్రభుత్వ భూములను కొందరు దురుద్దేశంగా ఆక్రమించినవారిని గుర్తించేందుకు రెవెన్యూ, సర్వే అధికారులు అత్యాధునిక కెమెరాలను, వీడియో కెమెరాలను వినియోగించనున్నారు. వీటి ద్వారా ఇళ్లు, భవనాలు, షెడ్లు, దుకాణాల పొడవు, వెడల్పు, ఎత్తును చిత్రీకరించనున్నారు. పిల్లర్లలో వినియోగించిన స్టీల్, నిర్మాణాల్లో వినియోగించిన తలుపులు, రేకులు, ఇతర వస్తువులను ఫొటోలు, వీడియోలు తీయనున్నారు. కృత్రిమమేధ సాయంతో నిర్మాణాల తీరును విశ్లేషించి అవి ఎప్పుడు కట్టారన్న అంశాలను నిర్ధారించనున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ, సర్వే అధికారులు రెండు ప్రధాన అంశాలపై దృష్టి కేంద్రీకరించారు.హెచ్‌ఎండీఏకు కేటాయించిన 400 ఎకరాల భూములకు సరికొత్తగా కంచె ఏర్పాటు చేసి సిమెంట్ దిమ్మెలను నిర్మించనున్నారు. ఈ భూముల్లో కొన్ని ప్రాంతాల్లో కంచెలను తొలగించి ప్రశాంత్‌నగర్ కాలనీ, ఇతర జనావాసాలకు తాత్కాలిక దారులను చేసుకున్నారు. ఇక ఆక్రమణలకు గురైన భూముల్లో శాశ్వత నివాసాలను లెక్కించేందుకు ప్రత్యేక సర్వే నిర్వహించనున్నారు. ఆయా నివాసాల నుంచి విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, రేషన్‌కార్డులు, ఓటరు గుర్తింపుకార్డులు సేకరించనున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్నవారిలో ఒక్కరిని కూడా ఖాళీచేయించబోమని, రక్షణ కంచె నిర్మించాకే మిగిలిన అంశాలపై దృష్టి సారించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



పట్టభద్రులందరూ ఫారం-18 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్

కాటేదాన్ డివిజన్ శ్రీరాంనగర్, వెంకటేశ్వర కాలనీ,నేతాజీ నగర్ కాలనీలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతీ, యువకులకు ఫారం-18 పత్రం అందజేసిన డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్

రాజేంద్రనగర్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ శ్రీరాంనగర్,వెంకటేశ్వర కాలనీ,నేతాజీ నగర్ కాలనీలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతీ, యువకులకు ఫారం-18 పత్రాలను డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు హక్కు ఉచిత రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ ఓటు మీ హక్కు - ప్రజాస్వామ్యంలో మీ భాగస్వామ్యం అని, తెలంగాణ శాసన మండలి గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులందరూ వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ముచ్చింతల్ స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ వద్ద ఘనంగా ఈక్వాలిటీ రన్

ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిన్న జీయర్ స్వామిజీ, ఫ్యూచర్ సిటీ సీపీ డాక్టర్ తరుణ్ జోషి



ఉత్సాహంగా 5ఖ 10ఎ 21ఎఎ రన్‌లో పాల్గొన్న 350 మందికి పైగా రన్నర్లు



రాజేంద్రనగర్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం (స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ) ప్రాంగణంలో ఆదివారం ఈక్వాలిటీ రన్ (5 కే రన్) అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. సమాజంలో సమతా భావాన్ని, ఆరోగ్యం పట్ల చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ రన్‌కు పరమపూజ్య శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామిజీతో పాటు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

హస్మత్‌పేట్ చెరువు వద్ద హైడ్రా పేరుతో కలకలం!



మూడు, నాలుగు రోజుల్లో స్థలాలు ఖాళీ చేయాలంటూ మౌఖిక హెచ్చరికలు..

ఐడీ కార్డులు చూపించకపోవడంతో స్థానికుల ఆందోళన.. పోలీసులకు ఫిర్యాదు

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై కాంగ్రెస్ దృష్టి

ఉప్పల్‌లో ఓటరు నమోదుకు ప్రత్యేక కార్యక్రమం

మాజీ కార్పొరేటర్ మందుము ల రజిత పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్,నవంబర్01,(ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ భారత్ నగర్ లోని మాల్ మైసమ్మ దేవాలయం వద్ద ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ యువ నాయకుడు బచ్చ శివకుమార్ కురుమ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన వారు భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.దకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు. కార్యక్రమంలో బజార్ జగన్నాథ గౌడ్, తుమ్మల దేవి రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,భూసం రఘునాథరెడ్డి,అలుగు అనిల్, సతీష్ ముదిరాజ్, బచ్చారాం, బజార్ నవీన్ గౌడ్, టైసిన్, బడిగా మల్లేష్, సోమ మహేష్, బింగి మహేష్ గౌడ్,బంటి, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

శంషాబాద్ డివిజన్ గొల్లపల్లిలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కార్తీక్ రెడ్డి






రాజేంద్రనగర్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లిలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం కార్తీక్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామచంద్ర నగర్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల పని చేయాలన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కలిసికట్టుగా పనిచేసి పార్టీ జెండా ఎగురవేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. శంషాబాద్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కొత్త పాత తేడా లేకుండా అందరిని ఒకే తాటిపై తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపత్రిక కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బూత స్థాయి నుండి పార్టీని పటిష్టం చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన కమ్మరి విజయ్ కుమార్, శంతన్ రెడ్డి, వేణు చారి,ఆదిత్య కుమార్, అజయ్ కుమార్, రామకృష్ణ, రోహిత్ చారి,ఆనంద్ చారి,ఉదయ్ చారి వీరితోపాటు 50 మంది పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాహుల్ అప్పా,లీగల్ సెల్ అధ్యక్షులు జయ కృష్ణ గౌడ్,ఉపాధ్యక్షులు ఫాతిమా,మహేష్ యాదవ్,పరమేశ్ యాదవ్, వెంకటేష్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు టిల్లు, సీనియర్ నాయకులు మొహమ్మద్ భాయ్,శ్రీనివాస్,యూత్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్,నాని,శ్రీకాంత్ ,కిట్టు,చందు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ చేసి, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

రోడ్డు విస్తరణ చేయకపోవడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు

కాచారం, నానాజీపూర్, మల్కారం, రామంజపూర్ సర్పంచులు

నర్కుడ – షాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ పాదయాత్ర నిర్వహించిన వివిధ గ్రామాల సర్పంచులు





రాజేంద్రనగర్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) రోడ్డు విస్తరణ చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కాచారం, నానాజీపూర్, మల్కారం, రామంజపూర్ సర్పంచులు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామం నుండి షాబాద్ వరకు నాలుగు లైన్ల తో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరుతూ ఆదివారం నర్కుడ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో కాచారం, నానాజీపూర్, మల్కారం, రామంజపూర్ సర్పంచులు ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుండి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా బయలుదేరు వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ నుండి షాబాద్ వెళ్లాలంటే వెళ్లిన వాడు ఇంటికి తిరిగి వస్తారా లేదా అనే అనుమానంతో వెళ్లాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో షాబాద్ మండలం హైతబాద్ వద్ద పెద్ద ఎత్తున పారిశ్రామిక వాడ ఏర్పాటు చేసి వివిధ కంపెనీలను నెలకొల్పిందని, దానితో ఈ రోడ్డు పై నిత్యం రాకపోకలు వేల సంఖ్యలో వాహనాలు వెళ్లడం జరుగుతుందన్నారు. గతంలో అధికారులు రోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజూర అని చెప్పి ఇప్పుడు మళ్ళీ క్యాన్సల్ అయ్యిందని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు, అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు అయినా ఇప్పటివరకు ఎవరు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరించడం వల్లే రోజు ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా శంషాబాద్ నుండి షాబాద్ వరకు నాలుగు వరసల తో రోడ్డు విస్తరణ పనులు చేపట్టి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు.

బీజేపీకి పోతుగంటి మహేష్ గుడ్ బై సోషల్ మీడియాలో వైరల్

తలకొండపల్లి నవంబర్ 01 (ప్రజా జ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన బీజేపీ మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి మహేష్ పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో ఆదివారం వార్తలు వైరల్ అవుతున్నాయి.తలకొండపల్లి మండలంలో బీజేపీ పార్టీకి బలమైన పునాది వేసిన నాయకుల్లో పోతుగంటి మహేష్ ఒకరు.పార్టీ అధికారంలో ఉన్నా,లేకున్నా అనేక సేవా కార్యక్రమాల్లో ముందుండి,కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీ కోసం విశేషంగా కృషి చేశారు.బీజేపీ సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి,పోతుగంటి మహేష్ లు అన్నదమ్ముల్లా ఉండేవారని,అలాంటి బంధాన్ని కొంతమంది స్వార్థ రాజకీయం కోసం దెబ్బతీశారని అనుచరులు చెబుతున్నారు.అలాంటి క్రియాశీలక నాయకుడిని ఇటీవల కాలంలో పార్టీ విస్మరించిందని,మండల,జిల్లా స్థాయిలో జరిగిన నియామకాల్లో తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పార్టీ కార్యక్రమాలకు తన సొంత ఖర్చులతో,కార్యకర్తలకు అండగా నిలిచిన మహేష్ ను పక్కన పెట్టడం సరికాదని సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో ఆయన ఇతర ప్రధాన పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారని,త్వరలోనే తన అనుచరులతో ఇతర పార్టీలో చేరబోతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.ఇప్పటికే పలు పార్టీల ముఖ్య నేతలు ఆయనతో టచ్ లో ఉన్నట్లు సమాచారం.మహేష్ పార్టీ మారితే తలకొండపల్లి మండలంలో బీజేపీకి కోలుకోలేని దెబ్బ అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.యువతలో మంచి ఫాలోయింగ్ ఉన్న నాయకుడు వెళ్లిపోతే,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి ఇబ్బందులు తప్పవని విశ్లేషకులు అంటున్నారు.అయితే ఈ వైరల్ వార్తలపై పోతుగంటి మహేష్ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది.త్వరలోనే తన అనుచరులు,శ్రేయోభిలాషులతో సమావేశమై తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని తెలుస్తోంది.ఆయన నిర్ణయం కోసం మండల రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.



చిలకనగర్ చౌరస్తాలో నాలుగో రోజు కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన



ఉప్పల్,నవంబర్ 01, (ప్రజాజ్యోతి): చిల్కానగర్ చౌరస్తాలో నాలుగో రోజు కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో చిలకనగర్ చౌరస్తాలో చేపట్టిన ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ నేటితో నాలుగో రోజు నిరంతరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ, ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకునే విధానంపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే దరఖాస్తుల నమోదు ప్రక్రియ లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు. ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావడం తన బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరుతున్నారు. నవంబర్ 6వ తేదీ నమోదు చేసుకోవడానికి చివరి తేదీ కావడంతో అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువులోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి పల్లె నర్సింగ్ రావు చేర్యాల శ్రీనివాస్ శనిగరం తిరుమలేష్ కోలాని సంతోష్ రెడ్డి ఫోటోల రాజు సందీప్ తదితరులు పాల్గొన్నారు,ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలి.

రాజన్ క్యాజిల్ ప్రాపర్టీస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి) చింతలకుంటలోని ఎన్‌హెచ్-65 ప్రధాన రహదారిపై కేఎల్ఎం షాపింగ్ మాల్ పక్కన ఏర్పాటు చేసిన రాజన్ క్యాజిల్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. సంస్థ చైర్మన్, వ్యవస్థాపకుడు కట్టా భాగ్య రాజన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘువీర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డితో పాటు పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్ జనప్రియ అపార్ట్‌మెంట్, పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం

బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు



ఉప్పల్,నవంబర్ 01 (ప్రజాజ్యోతి): ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్, జనప్రియ అపార్ట్‌మెంట్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు పట్టభద్రులందరు ఫారం -18 ద్వార తమ ఓటు నమోదు చేసుకొని రాబోయే మహబూబ్ నగర్ -రంగారెడ్డి - హైద్రాబాద్ పట్టభద్రల ఎన్నికలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమం బిఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు ...

తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

విఐపి విరామ సమయంలో వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వేడుకున్నారు. ఆదివారం తిరుమల తిరుపతి దేవస్థానంలో విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్యేకు దేవస్థానం వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నిరంతరం ఉండాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతోనే ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇకపై కూడా వర్షాలు సమృద్ధిగా పడి పంటలు మంచిగా పండి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో తులతూగే విధంగా స్వామివారు దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.

ఆమనగల్ డివిజన్‌కు ఒకే కస్టమ్ హైరింగ్ సెంటర్ కేటాయింపు

వ్యవసాయ యంత్ర పరికరాల కేంద్రం ఏర్పాటుకు అర్హ సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాజ్యోతి,ఆమనగల్లు, నవంబర్ 1::-రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ (ఎస్ఎంఏఎం) పథకం 2026--27ను అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా ఆమనగల్ డివిజన్‌కు ఒక కస్టమ్ హైరింగ్ సెంటర్ (సీహెచ్‌సీ) మాత్రమే కేటాయించినట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఈ కేంద్రం ఏర్పాటుకు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్), మహిళా స్వయం సహాయక సంఘాలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వ్యవసాయ సహాయ సంచాలకులు కె. శోభారాణి తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు మహా పాదయాత్ర

నవంబర్ 2న హైదరాబాద్‌కు తరలిరావాలి

బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి పిలుపు



చేవెళ్ల నవంబర్ 01(ప్రజా జ్యోతి): ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నవంబర్ 2న హైదరాబాద్‌లో నిర్వహించే మహా పాదయాత్రకు బీజేపీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి కోరారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నిజాం కాలేజ్ నుంచి పాదయాత్ర ప్రారంభమై మొజాంజాహీ మార్కెట్ ఎక్స్ రోడ్డు వరకు కొనసాగుతుందని తెలిపారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ప్రతిష్ఠను కాపాడటం, రాజ్యాంగాన్ని బలోపేతం చేయడం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే పాదయాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఎన్నికల సంఘం, ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలను తెలియజేయడానికే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని అనంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

పామెన గేట్ వద్ద ఘోర ప్రమాదం

కారు బోల్తా.. యువకుడు స్పాట్‌డెడ్

మరో ముగ్గురికి గాయాలు





చేవెళ్ల నవంబర్ 01 (ప్రజా జ్యోతి): పామెన గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటన శనివారం రాత్రి 10.15 గంటల సమయంలో చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. షాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ (25) తన స్నేహితులు మురళి గౌడ్ (26), ఒగ్గు వెంకటయ్య (40), కార్ల శివకుమార్ (25)తో కలిసి ఇన్నోవా కారులో పోతుగల్ నుంచి చేవెళ్లకు బయలుదేరారు. పామెన గేట్ సమీపంలోని కల్వర్టు వద్దకు చేరుకోగానే కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న రాజ్‌కుమార్‌తో పాటు మురళి గౌడ్, ఒగ్గు వెంకటయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. కార్ల శివకుమార్‌కు కూడా గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను భాస్కర ఆసుపత్రికి తరలించగా, అప్పటికే రాజ్‌కుమార్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మురళి గౌడ్, ఒగ్గు వెంకటయ్యలను మెరుగైన చికిత్స కోసం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి చెదురుపల్లి యాదయ్య ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 730/2026గా నమోదు చేసి బీఎన్ఎస్ 106(1), 125(ఛ) సెక్షన్ల కింద దర్యాప్తు చేపట్టారు.

నేడు హైదరాబాదులో ట్రాఫిక్ ఆంక్షలు,



ఉప్పల్,నవంబర్ 01, (ప్రజాజ్యోతి): అమిత్ షా పాదయాత్ర నేపథ్యంలో హైదరాబాద్ లో సోమవారం ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 7 గంటల వరకు పలు ప్రాంతాల్లో ఆంక్షలు అమల్లో ఉంటాయి. బీజీఆర్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ వరకు పాదయాత్ర కొనసాగనుంది. ప్రధాన జంక్షన్ల లో వాహనాలను దారి మళ్లించనున్నారు. ప్రయాణికులు ముందుగానే తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని పోలీసులు సూచించారు.

పట్టభద్రుల ఓటు నమోదు ప్రజాస్వామ్యంలో కీలక బాధ్యత



అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి: రజిని సాయిచందు ప్రజాజ్యోతి,ఆమనగల్లు, నవంబర్ 1::-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల భాగస్వామ్యం కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్సీ ఇంచార్జ్ రజిని సాయిచంద్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, పట్టభద్రులు తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా ప్రతిబింబించాలని ఆమె అన్నారు. ఆదివారం ఆమనగల్ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల గొంతుక శాసనమండలిలో వినిపించాలంటే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడం అవసరమన్నారు. ఓటరు నమోదుపై నిర్లక్ష్యం చేయకుండా అర్హులైన వారందరూ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఢిల్లీలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి) ఏఐసీసీ ఆధ్వర్యంలో ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'దేశ్ బచావో -- ఓట్ బచావో' భారీ నిరసన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఇండియా కూటమి పార్టీల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా దేశంలో ఓటర్ల జాబితాల్లో అక్రమాలు, ఓటు చోరీ ఆరోపణలు, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ వంటి అంశాలను నాయకులు ప్రస్తావించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజాస్వామ్యంపై ప్రజలకు విశ్వాసం కల్పించాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు కాపాడటమే లక్ష్యంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

ఢిల్లీలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి) ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ నిరసన కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డిసిసి కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

వ్యవసాయం, ఆహార భద్రతకు ఏఐతో కొత్త ఊతం



హైదరాబాద్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) : భారతదేశంలో విజ్ఞానశాస్త్రం, వ్యవసాయం, విద్య, చిన్న వ్యాపార రంగాల్లో కృత్రిమ మేధస్సు(ఏఐ) వినియోగాన్ని విస్తరించేందుకు గూగుల్ డీప్‌మైండ్, గూగుల్.ఓఆర్జీ కొత్త కార్యక్రమాలను ప్రకటించాయి. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని అంతర్జాతీయ అర్ధ-శుష్క ఉష్ణమండల పంటల పరిశోధనా సంస్థ(ఇక్రిసాట్), హడ్సన్ ఆల్ఫా ఇన్‌స్టిట్యూట్ ఫర్ బయోటెక్నాలజీ, సియాటిల్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ జీనోమ్ సైన్సెస్ విభాగంతో కలిసి జొన్న పంట జన్యు పరిశోధన చేపట్టనున్నాయి. 90కి పైగా దేశాల నుంచి సేకరించిన 44 వేలకు పైగా విత్తన రకాల సమాచారంతో ఏఐ ఆధారిత జన్యు పటాన్ని రూపొందించి, వాతావరణ మార్పులను తట్టుకునే అధిక దిగుబడి జొన్న రకాల అభివృద్ధికి కృషి చేయనున్నాయి. అలాగే శనగలు, వేరుశనగ, కందుల జన్యు విశ్లేషణకు అవసరమైన పరిశోధనలకు గూగుల్ డీప్‌మైండ్ ఇక్రిసాట్ లో మూడేళ్ల పోస్ట్‌డాక్టోరల్ ఫెలోషిప్‌కు మద్దతు ఇవ్వనుంది. భారతదేశంలోనే కాకుండా యూకే వెలుపల గూగుల్ డీప్‌మైండ్ అందిస్తున్న తొలి ఫెలోషిప్ ఇదే కావడం విశేషం.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలి!

మంచాల మండల బీఆర్ఎస్ నాయకులతో మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమీక్ష..



ఇబ్రహీంపట్నం నవంబర్ 1 ప్రజాజ్యోతి: ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి అన్నారు. రానున్న మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంచాల మండల పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి భారీ మెజారిటీ వచ్చేలా ప్రతి పట్టభద్రుడిని కలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీఆర్ఎస్ పాలన ప్రాధాన్యతను వివరించాలని సూచించారు.

గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం....

సమీక్షా సమావేశం కొనసాగుతున్న సమయంలో కిషన్ రెడ్డికి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ ద్వారా సంప్రదించగా నాయకులతో మాట్లాడి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమష్టిగా కృషి చేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తే రానున్న ఎన్నికల్లో ఇబ్రహీంపట్నంలో మళ్లీ గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తు వెంకటరమణారెడ్డి, చీరాల రమేష్, బద్రీనాథ్ గుప్తా, ఏర్పుల చంద్రయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నియో స్టార్ హాస్పిటల్ అభివృద్ధి చెందాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి) 125 – గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయం సమీపంలో డాక్టర్ డి.శ్వేతా, ఎంబీబీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియో స్టార్ హాస్పిటల్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిరుపేదలు అధికంగా నివసించే కుత్బుల్లాపూర్ ప్రాంతంలో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో ఇలాంటి హాస్పిటల్ సేవలు ఏర్పాటుచేయడం అభినందనీయమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నియో స్టార్ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో మంత్రిని కలిసిన ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 1(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు శనివారం రాత్రి మంత్రి నివాసానికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.హంగు, ఆర్భాటాలకు దూరంగా ఉండే మంత్రి శ్రీహరి.. తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు తీసుకొచ్చిన పూలదండలు, ఫ్లవర్ బొకేలను సున్నితంగా తిరస్కరిస్తూనే అందరినీ ఆప్యాయంగా పలకరించారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు ముదిరాజ్ వినాయకుడి విగ్రహాన్ని మంత్రికి బహుకరించి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, బీసీ జర్నలిస్ట్ ఫోరం కన్వీనర్ బలరామ్ ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు అల్లుడు జగన్ ముదిరాజ్, శివయ్య ముదిరాజ్, జర్నలిస్ట్ పాండు ముదిరాజ్ ఏ పి ఎం యూత్ బాచుపల్లి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తల సందడి నెలకొంది. మంత్రి శ్రీహరి అందరినీ ఆప్యాయంగా పలకరించడం, సాదాసీదాగా వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ముచ్చింతల్ స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ వద్ద ఘనంగా ఈక్వాలిటీ రన్

ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిన్న జీయర్ స్వామిజీ, ఫ్యూచర్ సిటీ సీపీ డాక్టర్ తరుణ్ జోషి

ఉత్సాహంగా 5ఖ 10ఏ 21ఎఏ రన్‌లో పాల్గొన్న 350 మందికి పైగా రన్నర్లు









రాజేంద్రనగర్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం (స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ) ప్రాంగణంలో ఆదివారం ఈక్వాలిటీ రన్ (5 కే రన్) అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. సమాజంలో సమతా భావాన్ని, ఆరోగ్యం పట్ల చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ రన్‌కు పరమపూజ్య శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామిజీతో పాటు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్రీ చిన్న జీయర్ స్వామిజీ, సీపీ తరుణ్ జోషి కలసి జెండా ఊపి రన్‌ను పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

చిన్న జీయర్ స్వామిజీ మాట్లాడుతూ

భగవద్రామానుజుల సమతా దృక్పథాన్ని, సమాజంలో సోదరభావాన్ని విస్తరింపజేయడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, సమానత్వం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని ఆకాంక్షించారు.

అనంతరం ఫ్యూచర్ సిటీ సీపీ డాక్టర్ తరుణ్ జోషి మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణతో పాటు ప్రజలలో సామాజిక బాధ్యతను, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ 5 కిలోమీటర్ల రన్‌లో స్థానిక యువకులు, మహిళలు, పోలీస్ సిబ్బంది సహా సుమారు 350 మందికి పైగా రన్నర్లు పాల్గొని ఉత్సాహంగా పరుగు తీశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, పోలీస్ అధికారులు, పలువురు ప్రముఖులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ టర్మ్ ప్లాన్ 60.7 శాతం వృద్ధి

హైదరాబాద్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) : తెలంగాణలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ టర్మ్ ప్లాన్ వ్యాపారం 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 60.7 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిష్ బ్యాంకర్ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 2026 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 6.56 లక్షల మందికి బీమా రక్షణ కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సంస్థ నిర్వహణలోని ఆస్తుల విలువ రూ.11,708 కోట్లకు చేరగా, మొత్తం బీమా హామీ విలువ(సమ్ అష్యూర్డ్) రూ.1,52,016 కోట్లుగా నమోదైంది. గత ఏడేళ్లలో తెలంగాణలోని వినియోగదారులకు రూ.4,060 కోట్ల విలువైన బీమా ప్రయోజనాలను అందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 సొంత బ్రాంచీలు, భాగస్వామ్య సంస్థలకు చెందిన 3,934 బ్రాంచీలు, 3,372 మంది స్పెసిఫైడ్ పర్సన్స్, 6,172 మంది బీమా సలహాదారులతో విస్తృత సేవా నెట్‌వర్క్‌ను కలిగి ఉన్నట్లు



వివరించారు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు కృత్రిమ మేధస్సు(ఏఐ), మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, డిజిటల్ సేవలను వినియోగిస్తున్నట్లు చెప్పారు. 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 99.3 శాతం క్లెయిమ్ పరిష్కార రేటును సాధించినట్లు వెల్లడించారు. తెలంగాణ మార్కెట్లో దీర్ఘకాలిక వృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వ్యాపార విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు.

మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్ నూతన షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎలక్ట్రిక్ వాహనాలతో పర్యావరణ పరిరక్షణకు దోహదం

ఎల్బీనగర్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): చంపాపేట్ డివిజన్ పరిధిలోని విరాట్‌నగర్‌లో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణేష్ మోటార్స్ -- మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్ నూతన షోరూమ్‌ను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జయేష్ ఠక్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వీటి వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణకు దోహదం కలుగుతుందని, భవిష్యత్తులో కాలుష్య రహిత రవాణా వ్యవస్థ అభివృద్ధికి ఇటువంటి సంస్థలు తోడ్పడతాయని పేర్కొన్నారు.

అనంతరం షోరూమ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. డి. శ్రీనివాస్ రంగేశ్వరి ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీఆర్ఆర్ ఎంటర్‌ప్రైజెస్ హైదరాబాద్ మేనేజింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరించింది. పలువురు ప్రముఖులు, ఆహ్వానితులు తదితరులు పాల్గొన్నారు.





బీజేపీ తలకొండపల్లి మండల నూతన కమిటీ ప్రకటన

పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలి

బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నీలకంఠం పాండు

తలకొండపల్లి నవంబర్ 01 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ తలకొండపల్లి మండల నూతన కమిటీని ఆదివారం ప్రకటించారు.జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి సూచన మేరకు మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు కమిటీ సభ్యుల వివరాలను వెల్లడించారు.నూతన కమిటీలో బాధ్యతలు చేపట్టిన ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు,కార్యదర్శులు,ఇతర సభ్యులందరికీ మండల బీజేపీ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,యువతలో జాతీయ భావాలను పెంపొందించాలని మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు సూచించారు.తలకొండపల్లి మండల ఉపాధ్యక్షులుగా కమట ధనంజయ్,బుర్ర మోని శ్రీశైలం యాదవ్,రాఘవేందర్



గౌడ్,బైకరి శివారెడ్డి,పోతుగంటి మహేష్ లను నియమించారు. అలాగే ప్రధాన కార్యదర్శులు జినుకుంట్ల రామచందర్ గౌడ్,తిరిగిరెకార్ ప్రసాద్,కటికల మధుసూదన్ యాదవ్, సభావట్ నరేష్,సాఫారి చంద్రశేఖర్ ముదిరాజ్, తిరుమని సందీప్ గౌడ్,మల్లేష్ ముదిరాజ్,కాగుల ఎల్లయ్యలు, మండల కోశాధికారులుగా దుర్గాపురం బాలకృష్ణ,సహాయ కోశాధికారిగా ఎం.మల్లేష్ లను నూతన కమిటీలో బాధ్యతలను



అప్పగించారు.ఈ బాధ్యతలు పొందిన నాయకులందరూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మండల అధ్యక్షుడు ఆకాంక్షించారు.యువశక్తి దేశశక్తి.. పార్టీ బలోపేతమే విజయానికి పునాది' అనే నినాదంతో బీజేపీ శ్రేణులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఉప్పల్ మినీ శిల్పారామం లో ప్రారంభమైన హ్యాండ్లూమ్ ఎక్స్పో

అలరించిన కూచిపూడి నృత్యం

ముఖ్యఅతిథిగా జి కిషన్ రావు ఐఏఎస్



ఉప్పల్, నవంబర్ 01, (ప్రజాజ్యోతి): ఉప్పల్ మినీ శిల్పారామంలో నవంబర్ 1 నుండి 1ష్ఠ్ర నవంబర్ వరకు ఉప్పల్ మినీ శిల్పారామం లో డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ , గవర్నమెంట్ అఫ్ ఇండియా వారు "స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో" నిర్వహించడం జరుగుతుంది. శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి. కిషన్ రావు ఐఏఎస్ , వీవెర్స్ సర్వీస్ సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్ కుమార్ శిల్పారామం జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిధులుగా విచ్చేసి "స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్పో " ను ప్రారంభించారు. చేనేత కళాకారులూ తీసుకువచ్చిన ఉత్పత్తులను తిలకించి వారిని ప్రోత్సహించారు. చేనేత యూథపతులను అందరు ఆదరించాలని కోరారు. వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన చేనేత కళాకారులూ లో పద్నాలుగు రోజులు శిల్పారామం లోనే కొలువుతీరి ఉంటారు. సిల్క్ చీరలు, కోసం, మల్బరీ, కాటన్, తస్సార్, చెందేరి, కాంచీపురం, వేంకటగిరి, మంగళగిరి, ధర్మవరం, పోచంపల్లి, జాంధానీ , పష్మీనా, చీరలు మరియు ఫాబ్రిక్స్, డ్రెస్ మెటీరియల్స్, స్కార్ఫ్స్, లెహంగాలు, టవల్స్, వాల్ హ్యాంగింగ్స్, వుల్లెన్ శాలువాలు మొదలైన వి సందర్శకులకు అందుబాటులో ఉంటాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కుమారి ఐశ్వర్య రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. గణేశా పఞ్చరత్నం, అలరులు కురియగ, మామవతు శ్రీ సరస్వతి , కృష్ణ శబ్దం , రామాయణ శబ్దం, భామాకలాపం మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

గుంతలో పడి వృద్ధుడి మృతి

వారం రోజుల పాటు చికిత్స.. గాంధీ ఆసుపత్రిలో కన్నుమూత

చేవెళ్ల నవంబర్ 01(ప్రజా జ్యోతి): ప్రమాదవశాత్తు గుంతలో పడి తలకు తీవ్ర గాయాలైన వృద్ధుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన చేవెళ్ల మండలం మిర్జాగూడలో చోటుచేసుకుంది. మీర్జాగూడ గ్రామానికి చెందిన గళ్ళ గంగయ్య (57) అక్టోబర్ 25న రాత్రి 8.30 గంటల సమయంలో గేటు నుంచి గ్రామంలోకి నడుచుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో గాలి పోచమ్మ గుడి సమీపంలోని గుంతలో ప్రమాదవశాత్తు కాలు పెట్టి కిందపడటంతో తలకు తీవ్ర గాయమైంది. విషయం తెలుసుకున్న ఆయన కుమారుడు జయగళ్ళ రాఘవేందర్ తండ్రిని ఇంటికి తీసుకెళ్లి, అనంతరం చేవెళ్లలోని మహేందర్ రెడ్డి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ నవంబర్ 1న ఉదయం 10.30 గంటలకు గంగయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి మృతిపై ఎవరి పైనా అనుమానం లేదని కుమారుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు చేవెళ్ల పోలీసులు జతీ.చీశే.731/2026గా బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

యువత వ్యాపార రంగాలలో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలి

మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి నవంబర్ 01 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫోటో,వీడియో స్టూడియో ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది.షాపు యజమాని బాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తలకొండపల్లి మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత ఉద్యోగాలపైనే ఆధారపడకుండా,స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనే వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార రంగంలో రాణించి ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు.వెల్జాల్ లాంటి గ్రామంలో ఆధునిక సాంకేతికతతో ఫోటో స్టూడియో ప్రారంభించడం అభినందనీయమని,గ్రామస్తులకు శుభ,అశుభ కార్యక్రమాలకు సంబంధించిన అన్ని ఫోటో,వీడియో సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు.షాపు యజమాని బాలు మాట్లాడుతూ... గ్రామస్తుల ఆదరాభిమానాలతోనే ఈ స్టూడియో ప్రారంభించానని,అతి తక్కువ ధరలకే నాణ్యమైన ఫోటో,వీడియో సేవలు అందిస్తానని,పెళ్లిళ్లు,ఫంక్షన్లు,పుట్టినరోజు వేడుకలు తదితర అన్ని రకాల ఆర్డర్లు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వెంకటేష్,డిప్యూటీ సర్పంచ్ శివవిజయలక్ష్మి విజయ్ కుమార్,రంగారెడ్డి జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబూర్ రెహమాన్,ఈనాడు విలేఖరి విష్ణువర్ధన్ యాదవ్,వార్డు సభ్యుడు శేఖర్ యాదవ్,సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి మైక్ సెట్ అందజేసిన సంపంగి బాలరాజు



తలకొండపల్లి నవంబర్ 01 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో వెలిసిన పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం భక్తిపూర్వక వాతావరణంలో దాన కార్యక్రమం ప్రతివారం జరుగుతుంది.భజనలతో ఆలయమంతా భక్తి భావంతో వెల్లువెత్తుతుంది.ఆలయ డైరెక్టర్ గా సేవలందిస్తున్న సంపంగి బాలరాజు తన స్వంత సంపాదనతో రూ.10,000 విలువ చేసే అధునాతన మైక్ సెట్ (కార్డ్ లెస్ మైక్ లతో కూడిన స్పీకర్ సిస్టమ్) ను ఆలయానికి విరాళంగా సమర్పించారు.ఆలయ ప్రధాన పూజారి నరసింహచారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మైక్ సెట్ ను అందజేశారు.రాంపూర్ గ్రామంలోని ఈ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎంతో పురాతనమైనది.వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు.ఆలయంలో మైక్ సెట్ట అసౌకర్యంగా ఉండడంతో భజన,హరికథా కార్యక్రమాలకు ఇబ్బంది కలుగుతుండేది.ఈ లోటును గుర్తించిన ఆలయ డైరెక్టర్ బాలరాజు ముందుకు వచ్చి మైక్ సెట్ ను బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."మన ఊరి దేవాలయానికి దేవుడికి సేవ చేయడం కంటే పుణ్యం మరొకటి లేదని కొనియాడారు.ఈ ఆలయం మా గ్రామానికి గుండె లాంటిదని తెలిపారు.భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తానని అన్నారు.పూజారి నరసింహచారి దాతను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ కటికల జంగయ్య,నాయకులు యాదగిరి,రాజు,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న తలకొండపల్లి కాంగ్రెస్ నేతలు



తలకొండపల్లి నవంబర్ 01 (ప్రజాజ్యోతి): న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానం వేదికగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా నిర్వహించిన చలో ఢిల్లీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేశ నలుమూలల నుండి లక్షలాది మంది కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలం నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పాల్గొన్నారు.వారి వెంట డీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ డి.రఘురాములు,పెద్దూరు మాజీ సర్పంచ్ శ్రీశైలం,యువ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం,రాజ్యాంగాన్ని కాపాడడం,ప్రతి ఒక్కరి ఓటు హక్కు విలువను కాపాడాలనే లక్ష్యంతో ఏఐసీసీ పిలుపు మేరకు చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఈ ఉద్యమానికి తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని,రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో కూడా ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని తెలిపారు.ఢిల్లీ వేదికగా తెలంగాణ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనడం పార్టీ బలాన్ని చాటిందని వారు అన్నారు.

కుటుంబ బంధాలు, మానవీయ విలువలే ఇతివృత్తంగా 'మన బంధం'

శ్రీ రేణుక ఎల్లమ్మ ఫిలిం స్టూడియో ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిం విడుదల
నూతన హారర్ చిత్రం 'కన్య ఒక ఆత్మకథ'లో నటీనటులకు అవకాశం



అబ్దుల్లాపూర్ మెట్టు / నవంబర్ 01 (ప్రజా జ్యోతి) కుటుంబ అనుబంధాలు, ఆప్యాయతలు, మానవీయ విలువలను ప్రతిబింబించేలా రూపొందించిన నూతన లఘు చిత్రం 'మన బంధం' విడుదలైంది. శ్రీ రేణుక ఎల్లమ్మ ఫిలిం స్టూడియో ఆధ్వర్యంలో, ఎంఎస్ ముచ్చట్లు ఛానల్‌లో రూపొందించిన ఈ చిత్ర విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు వడ్డె రాఘవేందర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో కుటుంబ బంధాలకు, మానవీయ విలువలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. మనుషుల మధ్య ఉండాల్సిన ప్రేమాభిమానాలు, ఆప్యాయతలు, కుటుంబ సభ్యుల అనుబంధాలను ప్రేక్షకులకు తెలియజేయాలనే సంకల్పంతో 'మన బంధం' చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ లఘు చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించి, తమ ప్రయత్నాన్ని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నటీనటులు రాపోలు లింగస్వామి, మల్లేష్ ముదిరాజ్, ఎండీ అన్వర్, ఆనంద్, శరణ్య, సౌజన్య, రమాదేవి, ఛాయాగ్రాహకుడు నవీన్ కుమార్, గ్రాఫిక్స్ ఎడిటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన నటీనటులకు ఆహ్వానం

ఇదే సందర్భంగా దర్శకుడు వడ్డె రాఘవేందర్ మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 17వ తేదీన చిత్రీకరణ ప్రారంభించనున్న లి'కన్య ఒక ఆత్మకథ'లి అనే హారర్ చిత్రంలో నటించేందుకు నూతన నటీనటులు అవసరమని తెలిపారు. నటనపై ఆసక్తి, అభిరుచి ఉన్న యువతీ యువకులకు తమ చిత్రంలో అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 6301766746 నంబర్‌ను సంప్రదించాలని దర్శకుడు వడ్డె రాఘవేందర్ కోరారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దాతృతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం-80 మంది రక్తదానం





ఉప్పల్,నవంబర్ 01, (ప్రజాజ్యోతి) సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని దాతృతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవాభారతి- డాక్టర్ హెగ్డేవార్ బ్లడ్ సెంటర్ వారి సంయుక్త సహకారంతో ఉప్పల్‌లోని సాగర్ గ్రామాల స్కూల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి,పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడుతూ,రక్తదానం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత కోసం చేసిన కృషి, సేవా స్ఫూర్తిని స్మరించు కుంటూ నిర్వహించిన ఈ శిబిరంలో యువత, పెద్దలు, పలువురు ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని దాదాపు 80 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రక్తదాతలకు, సహకరించిన సంస్థలకు, ముఖ్య అతిథులకు దాతృతా ఫౌండేషన్ అధ్యక్షులు,నామా శ్రావణ్ ఆకుల రుషికేష్, కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆరంభం చిన్నది - అంతం పెద్దది, డ్రగ్స్ మాఫియా గ్యాంగ్ టార్గెట్ షార్ట్ ఫిల్మ్

పోలీస్ అధికారులు నిర్వహించిన పోటీలో షార్ట్ ఫిల్మ్ కు ద్వితీయ బహుమతి పొందారు
యువతకు, తల్లిదండ్రులకు అవగాహన - షార్ట్ ఫిల్మ్ లో నటించిన పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్









బషీరాబాద్, నవంబర్ 01, ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం - ఆరంభం చిన్నది, అంతం పెద్దది, డ్రగ్స్ మాఫియా గ్యాంగ్ టార్గెట్" అనే చిన్న చిత్రం ద్వారా యువతకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కథ ఇలా: పెద్దేముల్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు సిగరెట్ తాగాలని ఆలోచిస్తారు. అదే బడిలో చదువుతున్న చిన్నారిని పిలిచి డబ్బులిచ్చి షాపుకు పంపిస్తారు. ఆ బాబు మూడు సిగరెట్లు తెచ్చి ఇస్తాడు. అలా వారు రోజూ సిగరెట్ తాగడం అలవాటు చేసుకుంటారు.సిగరెట్ కోసం పోయే బాలుడిని డ్రగ్స్ మాఫియా గమనించి, "మా దగ్గర సిగరెట్లు ఉన్నాయి, తీసుకుపోయి ఇవ్వు" అని డ్రగ్స్ కలిపిన సిగరెట్లు ఇచ్చి పంపుతారు. వాటిని తాగిన విద్యార్థులు "ఏదోలా ఉందిరా, మత్తుగా ఉందిరా, బాగుందిరా" అని మాట్లాడుకుంటారు. తర్వాత రోజు మళ్లీ ఆ బాలుడు ఎప్పుడు వస్తారని ఎదురు చూస్తూ ఉన్నారు ఈ విద్యార్థులు అరే నిన్న తాగిన సిగరెట్లు మంచి ఉన్నాయి వీడి ఏడిరా ఇంకా రాడా అని ముగ్గురు మాట్లాడుకుంటారు అంతలో ఓ చిన్నారి బ్యాగు వేసుకుని స్కూల్ కు వస్తుంటాడు అది గమనించి ముగ్గురు విద్యార్థులు అబ్బాయిని పిలిచి ఎక్కడ తెచ్చినవ్ రా నిన్న సిగరెట్లు అని అడుగుతారు ఆ చిన్న బాలుడు వారిని వెంటబెట్టుకొని వెళ్తుంటే గేటు బయట కారు పెట్టుకొని డ్రగ్స్ అమ్మే వ్యక్తి నిలబడి ఉంటాడు అదిగో అక్కడ ఉన్నాడు చూడు అని ఆ ముగ్గురికి చూపిస్తాడు. ఆ ముగ్గురు డ్రగ్స్ వ్యక్తిని కలిసి సిగరెట్లు తీసుకొని శిథిలా వ్యవస్థలో ఉన్న గృహాలకు వెళ్లి త్రాగడం ప్రారంభిస్తారు డ్రగ్స్ అమ్మే వ్యక్తి వారు బాస్ కు ఫోన్ చేసి సార్ మనకు విద్యార్థులు దొరికారు సార్ అని చెప్తాడు హలో డ్రగ్స్ మాఫియా బాస్ నవ్వుతూ సరే వెరీ గుడ్ అని చెప్తాడు పక్కనే ఉన్న వ్యక్తి సార్ చిన్నపిల్లలకు డ్రగ్స్ ఇవ్వడం తప్పు కదా అని చెప్తాడు అరే పెద్దవారికి ఇస్తే ఆలోచిస్తారు అదేవిధంగా విద్యార్థులకు యువతకిస్తే బానిస అవుతారు అని చెప్పడం జరిగింది. ఆ తర్వాత ఒక విద్యార్థి మత్తుకు బానిసై ఇంట్లో డబ్బులు దొంగిలించి వెళ్తుండగా తల్లి గమనించి ప్రశ్నిస్తుంది. "జరుగు" అంటూ తల్లిని తోసేసి వెళ్లిపోతాడు. దీంతో ఆ తల్లి నేరుగా పెద్దేముల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్ఐకి ఫిర్యాదు చేస్తుంది.వెంటనే ఎస్ఐ కానిస్టేబుళ్లను ఆ విద్యార్థులను గమనించమని ఆదేశిస్తారు. విద్యార్థులు శిథిలావస్థలో ఉన్న ఒక రూమ్ దగ్గర డ్రగ్స్ మాఫియా వ్యక్తిని కలవడం పోలీసులు గమనిస్తారు. పోలీసులను చూసి ఆ వ్యక్తి పారిపోబోగా, ఎదురుగా వచ్చిన ఎస్ఐ అతన్ని పట్టుకుని లాకప్ లో వేస్తారు.చివరలో ఎస్ఐ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలని సందేశం ఇస్తారు.పోలీస్ అధికారులు నిర్వహించిన చిన్న చిత్రాల పోటీలో ఈ చిత్రానికి ద్వితీయ బహుమతి వచ్చిందని తెలిపారు.ఈ చిత్రానికి స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్: తమ్మప్ప కోర్వని. కొరియోగ్రఫీ: ఆర్టిస్ట్ అషు. నటించిన వారు: పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, కానిస్టేబుల్ జగదీష్, నవీన్, చిల్డ్రన్ ఆర్టిస్టులు అభిరామ్ కోర్వని, శివ, రాము, హర్ష, బన్నీ. తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయంకృషితో ఎదగడం అభినందనీయం

డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు ఏ.భగవాన్ రెడ్డి



తలకొండపల్లి నవంబర్ 01 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫోటో,వీడియో స్టూడియో ప్రారంభోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు.యజమాని బాలు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు ఏ.భగవాన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి.వెంకట్ రెడ్డిలు హాజరై షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ...యువత స్వయంకృషితో వ్యాపార రంగంలో ఎదగడం చాలా సంతోషదాయకమని అన్నారు.బాలు వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం షాపు యజమాని బాలు దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌదర్ పల్లి సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ అజీజ్,వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ లు బి. నర్సింహులు,నాయకులు టి.శ్రీరామ్ రెడ్డి,ఏ.రవి కిరణ్ రెడ్డి,వడ్డే రాజు,టి.రాఘవేందర్ గౌడ్ (గట్టు),వి.యోగానంద రెడ్డి,ఆర్.భాస్కర్,పులిజాల విష్ణు,వి.సాయి,డి.పర్వతాలు,కాలేకృష్ణయ్య,గ్రామస్తులు,యువకులు,మిత్రులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ తెలంగాణ ఐక్యతకు ప్రతీక.
.రామ్‌లీలా మైదానంలో మార్మోగిన తెలంగాణ గళం

తలకొండపల్లి నవంబర్ 01 (ప్రజాజ్యోతి) దేశంలో ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని,ఓటు హక్కును కాపాడుకునే లక్ష్యంతో ఏఐసీసీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'ఓటు చోర్ గద్దీ చోడ్ ఢిల్లీ చలో' మహా సభకు తెలంగాణ నుండి వేలాదిగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు.ఈ సభకు ముందు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్,నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు,టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి,అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ,నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కుచుకుళ్ల రాజేష్ రెడ్డిలు ఈ సమ్మేళనంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులు,కార్యకర్తలను డాక్టర్ మల్లు రవి పేరు పేరునా పలకరించి,వారి యోగక్షేమాలు,ఢిల్లీలో వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అందరూ



కలిసి రామ్‌లీలా మైదానంలో జరిగిన ప్రధాన సభలో పాల్గొన్నారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు చేసిన ఉత్తేజపూరిత ప్రసంగాలకు తెలంగాణ శ్రేణులు జై కాంగ్రెస్ నినాదాలతో మద్దతు



పలికారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...దేశంలో ఓటు దొంగతనం జరుగుతోందని,ఎన్నికల వ్యవస్థను బీజేపీ నిర్వీర్యం చేస్తోందని,రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు ఎల్లప్పుడూ ముందుంటాయని స్పష్టం చేశారు.

గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

పట్టభద్రులందరూ ఫారం-18 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్

కాటేదాన్ డివిజన్ శ్రీరాంనగర్,వెంకటేశ్వర కాలనీ,నేతాజీ నగర్ కాలనీలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతీ, యువకులకు ఫారం-18 పత్రం అందజేసిన డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్



రాజేంద్రనగర్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి) గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ శ్రీరాంనగర్,వెంకటేశ్వర కాలనీ,నేతాజీ నగర్ కాలనీలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతీ, యువకులకు ఫారం-18 పత్రాలను డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు హక్కు ఉచిత రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ ఓటు మీ హక్కు - ప్రజాస్వామ్యంలో మీ భాగస్వామ్యం అని, తెలంగాణ శాసన మండలి గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులందరూ వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైసి రెడ్డి, కొంపల్లి జగదీష్, ప్రవీణ్, వెంకటరమణ, సనిల్,సంతుగౌడ్,సినీల్,సంతోష్, శివ నందు,రిషి,నరేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్

యువత క్రీడా రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థాయిలో నిలవాలి"

కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

తలకొండపల్లి/కడ్తాల్ నవంబర్ 01 (ప్రజా జ్యోతి)
కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో దీపావళి పండుగను పురస్కరించుకుని స్థానిక యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముద్విన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది.కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ,రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి,టాస్ వేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంత యువతలో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని,అలాంటి ప్రతిభను వెలికితీసి జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి క్రీడల వల్లే అలవడుతాయని తెలిపారు. భవిష్యత్తులో గ్రామం నుండి రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు.



యువతకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ లను, క్రీడా కమిటీ నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య వెంకటేష్,ఉప సర్పంచ్ నరసింహ,మాజీ ఉప సర్పంచ్ వినోద్,వార్డు సభ్యులు వెంకటేష్,రమేష్,బీఆర్ఎస్ నాయకులు పొట్టి శీను,గోపాల్, మహేందర్, మహేష్,హరి, రాములు, సురేందర్ ,క్రీడాకారులు, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు అయ్యే వరకు మీతోనే, ఉద్యమానికి సంపూర్ణ మద్దతు.

సమయమంత్రి చంద్రశేఖర్ శర్మ,పర్యావరణ ఉద్యమ కారులు, తెలుగు ప్రభ ఎడిటర్.

కొత్తూరు నవంబర్ 01 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (గ్రాజూ జోజా) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక రిలే నిరహార దీక్షలకు 29వ రోజు ప్రముఖ పర్యావరణ ఉద్యమ కారులు , తెలుగు ప్రభ ఎడిటర్ సమయ మంత్రి చంద్రశేఖర్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ..ప్రభుత్వాలు పేదలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను,గిరిజన ఆవాసాలను ఎంచుకుని, ఎవరూ అడగరనే ఉద్దేశంతో ఎలాంటి కుట్రలు పన్నుతాయి అని,ఇక్కడ వ్యవసాయ అనుకూక భూములు పంటలు పండించే ప్రజలు అత్యధికంగా ఉన్నారని,కూరగాయలు,డైరీ ఉత్పత్తులు హైదరాబాద్ పట్టణానికి ఇచ్చే గ్రామం సిద్దాపూర్ అన్నారు.ఒక పక్క ప్రసిద్ధి పొందిన జహంగీర్ పీర్ దర్గా ఉన్నా అది ఈ ప్రభుత్వానికి కనిపించలేదా ? ఇక్కడి పడే వర్షం గొలుసు కట్టు



చెరువుల వల్ల ఈ కలుషిత నీరు హిమాయత్ సాగర్ లోకి వెళ్లి హైదరాబాద్ పాత బస్తీకి తాగు నీరు వల్ల అక్కడి ప్రజలు కూడా అనారోగ్య పాలు అవటం దీనిని అక్కడి ప్రజలకు చెప్పి వారి మద్దతు కూడా తీసుకునే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరారు. ఈ నిరహార దీక్షలతో పాటు ఇంకా ప్రత్యక్ష కార్యాచరణను పెంచాలని, ఇంకా ప్రజలను పార్టీలకు అతీతంగా కదిలించి సాధించాలని , స్తానిక ప్రజా ప్రతినిధులే కాదు ప్రజా ఉద్యమానికి పీఠాలు కదలక మానదు. ఈ ఉద్యమానికి అన్ని విధాలుగా సహకరిస్తానని, పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ సమావేదానికి జేపీసి చైర్మన్ రాంబాల్ నాయక్ అధ్యక్షత వహించారు. 29 వ రోజు రిలే నిరాహారదీక్షలో కోడిచర్ల ప్రజలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మూర్చ అఫ్షర్ పాషా, సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (గ్రాజూ జోజా) కన్వీనర్ పినపాక ప్రభాకర్, కో చైర్మన్ వడ్డే బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, కో కన్వీనర్లు గూని మహేష్, బిచ్యా నాయక్ , గ్రామ కమిటీ నాయకులు రాజేందర్ రెడ్డి, శ్రీధర్ చారి, నరేందర్ రెడ్డి, బాబురాజ్ నాయక్, నగేష్ నాయక్ మరియు కోడిచర్ల సర్పంచ్ దయ్యాల కిష్టయ్య, మాజీ సర్పంచ్ జంగయ్య, ఉప సర్పంచ్ హితముని జంగయ్య, మల్లేష్, మహేష్, ప్రతాప్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రాజప్ప, బి.శేఖర్, శ్రీనివాస్,నవీన్,శ్రీకాంత్,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై అవగాహన



హైదరాబాద్ (ప్రజాజ్యోతి) భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ), హైదరాబాద్‌లోని సుల్తాన్-ఉల్-ఉలూమ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సహకారంతో యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ పై రాష్ట్రస్థాయి మెగా అవగాహన కార్యక్రమాన్ని నేడు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సుల్తాన్-ఉల్-ఉలూమ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ మోంటు కుమార్ ఎం. పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం, జాతీయ ఫార్మసీ వారోత్సవాల వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమం, యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ూవీ=) పెరుగుతున్న సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించడం, మందులను బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన ఆవశ్యకతను తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకుంది. రోగుల భద్రత, యాంటీమైక్రోబియల్ మందుల సమర్థవంతమైన వినియోగం, ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల కీలక పాత్రను కూడా ఈ కార్యక్రమం ప్రస్తావిస్తుంది.

తలకొండపల్లి మండల బీజేపీ కార్యదర్శిగా సభావత్ నరేష్

తలకొండపల్లి నవంబర్ 01 (ప్రజాజ్యోతి):



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ తండాకు చెందిన సభావత్ నరేష్ ను మండల బీజేపీ కార్యదర్శిగా, క్రియాశీలక కార్యకర్తగా నియమిస్తూ బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా సభావత్ నరేష్ మాట్లాడుతూ..తనకు ఈ అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర, జిల్లా,మండల నాయకత్వానికి,ముఖ్యంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారికి,మండల అధ్యక్షుడు నీలకంఠం పాండుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో పార్టీ బలోపేతానికి,ముఖ్యంగా గిరిజన తండాల అభివృద్ధికి,యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు.తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తండా వాసులు,బీజేపీ కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన మోత్కూర్ సర్పంచ్,మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు



దోమ నవంబర్ 01 (ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గ్రామస్తుడైన సండి యాదయ్య ప్రియాంక నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను ఆదివారం నాడు మోత్కూర్ గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సండి యాదయ్య ప్రియాంక లకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సండి యాదయ్య గ్రామ పెద్దలను శాలువాతో సన్మానించి తనకు ఇల్లు మంజూరు చేసిన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి,స్థానిక పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనంద్ మాట్లాడుతూ...గ్రామంలో అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కె.ఆనంద్ కుమార్,విజిఉ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు పిఏసిఎస్ డైరెక్టర్స్ మేడిశెట్టి మల్లేశం,బి.శ్రీనివాస్,వార్డు మెంబర్ సంపెల్లి చెన్నయ్య మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ సీనియంచలో ఢిల్లీ తెలంగాణ ఐక్యతకు ప్రతీక...రామ్‌లీలా మైదానంలో మార్మోగిన తెలంగాణ గళం

దేశంలో ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని,ఓటు హక్కును కాపాడుకునే లక్ష్యంతో ఏఐసీసీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'ఓటు చోర్ గద్దీ చోడ్ ఢిల్లీ చలో' మహా సభకు తెలంగాణ నుండి వేలాదిగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు.ఈ సభకు ముందు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరితంగా జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్,నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు,టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి,అచ్చంపేట

బతుకమ్మ సెల్ఫీ పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానం

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలో మహిళల పాత్ర కీలకం -- మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్



బోయిన్ పల్లి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): బతుకమ్మ సంబరాల్లో భాగంగా నిర్వహించిన బతుకమ్మ సెల్ఫీ పోటీలో విజేతలుగా నిలిచిన ఐదుగురికి ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ బహుమతులను అందజేశారు.ఈ పోటీలో మొదటి బహుమతిని జ్యోతి, రెండో బహుమతిని లలిత గౌడ్, మూడో బహుమతిని తేజశ్రీ, నాలుగో బహుమతిని సుప్రియ, ఐదో బహుమతిని సాయి లీల గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను ఆయన ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు.అనంతరం ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మన ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు.

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు చేరుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

ఓటు చోరీకి వ్యతిరేకంగా రాంలీలా మైదానంలో కాంగ్రెస్ నిరసనకు సంఘీభావం



బోయిన్ పల్లి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): ఓటు చోరీకి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కార్యకర్తలు, పార్టీ నాయకులతో కలిసి ఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.ఈ సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను సాధించడం, ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటానికి ఆయన సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఓటు అత్యంత విలువైనదని, ప్రతి ఓటుకు సముచిత గుర్తింపు, గౌరవం ఉండాలని పేర్కొన్నారు. ఓటు హక్కు పరిరక్షణతో పాటు ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గుజ్జుల మహేష్



తలకొండపల్లి,నవంబర్01 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని న్యూఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని,ఓటు హక్కును కాపాడుకునే లక్ష్యంతో ఏఐసిసి ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రామ్ లీలా మైదానంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినట్టు గుజ్జుల మహేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా తలకొండపల్లి మండలంలోని సమస్యలు,పార్టీ బలోపేతం,అభివృద్ధి కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రికి వివరించారు.మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సహకరించాలని,కార్యకర్తలకు అండగా నిలవాలని కోరారు.దీనికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గుజ్జుల మహేష్ తెలిపారు.

నిరుపేదలకు వరంగా మారిన ముఖ్యమంత్రి సహాయనిధి



తలకొండపల్లి,నవంబర్01 (ప్రజాజ్యోతి) పేదల కష్టాల్లో అండగా నిలుస్తూ నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తోంది ముఖ్యమంత్రి సహాయనిధి.రంగారెడ్డి జిల్లా,తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన లకుమల్ల రాములు,జుబేదా బేగం భర్త కీర్తిశేషులు మహమ్మద్ గౌస్ అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు.వారు హాస్పిటల్ బిల్లులను గ్రామ కాంగ్రెస్ నాయకులు అజీజ్ కి ఇవ్వడంతో వారు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి అందించారు.ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా జుబేదా బేగంకు రూ.15,500,లకుమల్ల రాములుకు రూ.14,000 చెక్కులు మంజూరయ్యాయి. ఆదివారం స్థానిక నాయకులు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు వైద్యఖర్చుల భారం తగ్గించి ఆపద సమయంలో ఆర్థిక చేయూత అందించడం ఈ పథకం గొప్పతనం అని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను గుర్తించి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,ప్రత్యేక చొరవ తీసుకుని సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అంబాజీ,మాజీ ఉపసర్పంచ్ లు బి.నర్సింలు,అజీజ్,నాయకులు పి.అశోక్ బాబు,ఏ.వెంకట్ రెడ్డి,టి.కృష్ణయ్యగౌడ్,లకుమల్ల మల్లేష్,వద్దే రాజు,పులిజాల విష్ణు, ఆస్తాబ్,ఏ.కృష్ణయ్యగౌడ్,కే.అంజయ్య,టి.సుల్తాన్,తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉమ్మడి వేదిక కమ్యూనిటీ హాల్

సర్పంచ్ మచ్చర్ల సుగుణ సంపత్

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం

నిర్మాణ పనులతో హర్షం వ్యక్తం చేసిన కాలనీ ప్రజలు



యాచారం, నవంబర్ 01 (ప్రజాజ్యోతి): నిర్దిష్టమైన ఓ ప్రాంతంలో సామూహికంగా కలిసి ఉండే ప్రజల సామాజిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఉపయుక్తంగా ఉండేదే కమ్యూనిటీ హాల్ అని సర్పంచ్ మచ్చర్ల సుగుణ సంపత్ చెప్పారు. మేడిపల్లి నక్కర్తలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఇంతవరకు నిధులు లేక నిర్మాణ పనులకు నోచుకోలేకపోయిందని చెప్పారు. నిర్మాణానికి ఎమ్మెల్యే మర్రెడ్డి రంగారెడ్డి సహకారంతో నిధులు మంజూరయ్యాయని చెప్పారు. సామాజిక, సాంస్కృతిక అవసరాలను తీర్చడంలో కాలనీ ప్రజలకు ఇది దోహదపడుతుందన్నారు. తమ సమస్యలు, అభివృద్ధి పనుల్ని చర్చించుకోవడానికి కమ్యూనిటీ హాల్ ఉమ్మడి వేదికగా ఉపయోగపడుతుందన్నారు. నిర్మాణ పనులతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, పలువురు వార్డు సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మహాపాదయాత్రను సక్సెస్ చేద్దాం



రేపటి మహాపాదయాత్ర జనసమీకరణ ఏర్పాట్లలో బీజేపీ స్టేట్ ఎక్సిక్యూటివ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి అదివారం అంబర్‌పేట అసెంబ్లీ పరిధిలో స్థానిక బీజేపీ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్స్ తో కలిసి స్థానికులకు కరపత్రాల పంపిణి తిలక్ నగర్, బర్కత్ పుర, కాచిగూడ, గోల్నాక, భాగ్ అంబర్‌పేట్, పటేల్ నగర్, అంబర్‌పేట్, నల్లకుంటలలో ముమ్మరంగా కరపత్రాల పంపిణి, జనసైమీకరణపై డివిజన్ ప్రెసిడెంట్ లతో సమీక్ష జనసైమీకరణలో బస్సుల కోఆర్డినేషన్, ఇతర అంశాలపై స్థానిక డివిజన్ ప్రారసిడెంట్స్ కు కీర్తిరెడ్డి దిశా నిర్దేశం కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారి ఆధ్వర్యంలో జరగబోతున్న ఈ పాదయాత్రలో పెద్దశంఖ్యలో పాల్గొనాలని కీర్తిరెడ్డి పిలుపు తప్పకుండా పాదయాత్రకు వస్తామని కీర్తిరెడ్డి కి హామీ ఇచ్చిన స్థానికులు కామెంట్స్
ప్రజాస్వామ్య విలువలు తగహించేలా ఇండి కూటమి దాని మిత్రపక్షాలు వ్యవహారిస్తున్నాయి
రాజ్యాంగభద్ధంగా సాగుతున్న ూ×= ప్రక్రియను తప్పుబడుతూ అనవసర రాద్దాంతం చేస్తున్నాయి
ఇలాంటి కుట్రలను మనమంతా కలిసి సమిష్టిగా తిప్పికొట్టాలి అందుకోసం సోమవారం హైదరాబాద్ నిజాం కాలేజీ బాబూంజాగజీవన్ రామ్ విగ్రహం నుంచి.. మొంజాయి ఈ రోడ్డు వరకు మహా పాదయాత్ర నిర్వహించబోతున్నాం ఈ పాదయాత్రలో అంబర్‌పేట్ అసెంబ్లీ లోని 8 డివిజన్ ల నుంచి భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలనీ కోరుతున్నాను
కలిసి పోరాడుదాం.. కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు కుట్రలు భగ్నం చేద్దాం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన

5వ వార్డులో ఇంటింటికీ వెళ్లి నమోదు కార్యక్రమం



బోయిన్ పల్లి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి) కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 5వ వార్డులో హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ నాయకులు రావుల సతీష్ ఆధ్వర్యంలో జ్యోతి కాలనీ, పి అండ్ టీ కాలనీల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఇంటింటికీ వెళ్లి అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పించారు.ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదు చేసుకునే విధానాన్ని వివరించి, నమోదు ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సంతోష్, రాజశేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

తోటి మనుషులను మనలాగే గౌరవించాలి

కంటోన్మెంట్ మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్



బోయినపల్లి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): మనల్ని మనం ఎలా గౌరవించుకుంటామో, తోటి మనుషులను కూడా అదే విధంగా గౌరవించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ అన్నారు.ఆదివారం న్యూ బోయినపల్లి ప్లేగ్రౌండ్‌లో లవ్ యువర్ నైబర్ యాజ్ యువర్ సెల్ఫ్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ తరఫున టీ షర్టులను పంపిణీ చేశారు.ముఖ్యంగా మహిళల కోసం ఆరోగ్య సంరక్షణ, విద్య తదితర అంశాల్లో సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని జంపన ప్రతాప్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాసు గౌడ్, మధు సుధాకర్, సాయిబాబా యాదవ్, బండి శ్రీనివాస్, ముద్దం రాజు, సత్యనారాయణ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నతోకట్టలో యువతి అదృశ్యం



బోయిన్ పల్లి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): న్యూ బోయినపల్లి చిన్నతోకట్టలో 19 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో నివసించే దొడ్ల సైలు కుమార్తె లత (19) అక్టోబర్ 25న తెల్లవారుజామున 6 నుంచి 6.30 గంటల మధ్య ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అక్టోబర్ 31న తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువతి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళ్లల్లో ఆనందం

గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా





కొత్తూరు నవంబర్ 01 (ప్రజా జ్యోతి) ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.కొత్తూరు మండలంలోని గూడూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ దయానంద్ గుప్తా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దయానంద్ మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని సర్పంచ్ దయానంద్ గుప్తా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం, వార్డు సభ్యులు వడ్ల శివప్రసాద్ చారి, గట్టు లక్ష్మీ చంద్రయ్య,మోడీ వినోద దర్శన్,మైలారం శ్రీదేవి దయానంద్,పెండ్లిమడుగు అరవింద్ గౌడ్,గుండు జ్ఞానేశ్వర్ ముదిరాజ్,మైలారం దేవేందర్,మీసాల స్వప్న సదానందం,సృజనమ్మ తిరుమలరెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ పద్మారావు,కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రెసిడెంట్ పెండ్లిమడుగు అరవింద్ గౌడ్, కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దయాకర్,కాంగ్రెస్ పార్టీ మండల బీసీ వైస్ ప్రెసిడెంట్ మల్కాపురం మల్లేష్ ముదిరాజ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, కార్యకర్తలు కృష్ణ,మాధవ రెడ్డి, కుమ్మరి యాదయ్య,కాచారం రాజు,హనుమంతు,గుండు కుమార్,గుండు రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

హస్మత్‌పేట్ చెరువు వద్ద హైడ్రా పేరుతో కలకలం!

మూడు, నాలుగు రోజుల్లో స్థలాలు ఖాళీ చేయాలంటూ మౌఖిక హెచ్చరికలు..

ఐడీ కార్డులు చూపించకపోవడంతో స్థానికుల ఆందోళన.. పోలీసులకు ఫిర్యాదు







బోయిన్ పల్లి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): సికింద్రాబాద్ హస్మత్‌పేట్ ప్రాంతంలోని మానస సరోవర్ హైట్స్ సమీపంలో ఉన్న హస్మత్‌పేట్ చెరువు పరిసరాల్లో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి, బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టిన వారు మూడు, నాలుగు రోజుల్లోగా స్థలాలను ఖాళీ చేయాలని హైడ్రా అధికారులమంటూ వచ్చిన కొందరు వ్యక్తులు మౌఖికంగా హెచ్చరించినట్లు స్థానికులు తెలిపారు.అంతేకాకుండా స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్లను తీసుకొని హైడ్రా కార్యాలయానికి రావాలని సూచించినట్లు పేర్కొన్నారు. అయితే ఎలాంటి అధికారిక నోటీసులు జారీ చేయకుండా కేవలం మౌఖికంగా స్థలాలు ఖాళీ చేయాలని ఎలా చెబుతారని స్థానికులు ప్రశ్నించారు. అధికారులమని చెప్పుకుంటున్న వ్యక్తులను గుర్తించేందుకు ఐడీ కార్డులు చూపించాలని కోరగా, వారు ఎలాంటి గుర్తింపు కార్డులు చూపించలేదని స్థానికులు ఆరోపించారు. అంతేకాకుండా నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనంపై వచ్చి హెచ్చరికలు జారీ చేయడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత, గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులతో పాటు అక్కడ ఉన్న వ్యక్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. దీంతో కొంతసేపు కొనసాగిన వివాదం సద్దుమణిగింది.హైడ్రా పేరుతో వచ్చిన వ్యక్తులు నిజంగా అధికారులేనా? వారికి గుర్తింపు ఉందా? అధికారిక నోటీసులు లేకుండా హెచ్చరికలు జారీ చేయడంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

ఢిల్లీలో ఓటు బచావో -- దేశ్ బచావో కార్యక్రమంలో పాల్గొన్న ఎం చంద్రశేఖర్

ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి అసలైన రక్షణ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డితో కలిసి ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న చౌడాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 01 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత కీలకమని,ప్రతి పౌరుడి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధమని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన ఓటు బచావో -- దేశ్ బచావో కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే, శ్రీటీపీసీసీ ఎస్ఐఆర్ శిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డితో కలిసి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది కేవలం ఎన్నికల్లో వేసే గుర్తు మాత్రమే కాదని,భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అమూల్యమైన హక్కు,ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని,ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపు, తప్పులు, ఇతర అభ్యంతరాలు ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు సమాన విలువ ఉంటుందని, ఓటు హక్కును కాపాడుకోవడం ద్వారా ప్రజల గొంతుకను, రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవచ్చని స్పష్టం చేశారు.ఓటు హక్కుపై ప్రతి గ్రామంలో,ప్రతి కుటుంబంలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని,అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పరిగి కాంసెన్సీ నుంచి



చౌడపూర్ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎండిన పంటలకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి

ధారూర్‌ను కరువు మండలంగా ప్రకటించి రూ.200 కోట్లు విడుదల చేయాలి: రైతు సంఘం నేతల డిమాండ్

ధారూర్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ధారూర్ మండల కేంద్రంలో ఏ.ఐ.కె.ఎస్ తెలంగాణ రైతు సంఘం జెండాను ఆవిష్కరించిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మదులపల్లి సుదర్శన్, జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో పంటలు ఎండిపోతున్నాయని, బోరుబావుల్లో నీటిమట్టం తగ్గడంతో పాటు విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని 20 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడంతో పాటు ధారూర్ మండలానికి ప్రత్యేకంగా రూ.200 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎండిపోయిన ప్రతి ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, రైతు బీమా, రైతుబంధు పథకాల ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. కోటపల్లి, లక్నాపూర్, సర్పన్‌పల్లి ప్రాజెక్టుల పరిధిలోని కాలువలకు మరమ్మతులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని కోరారు.



అలాగే రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు పప్పు, నూనె, చింతపండు, చక్కెర, కారం తదితర 14 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని, ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచి రోజువారీ కూలీని రూ.600 చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 15న నిర్వహించనున్న 36వ అఖిల భారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జంగయ్య, నర్సింలు, లాలయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య, సత్తయ్యతో పాటు వివిధ గ్రామాల రైతులు అనంతయ్య, యాదయ్య, రాములు, పెంటయ్య, మల్లేష్, రమేష్ బాబు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆలోచనలకు పదును

వాంకిడి : పోటీ ప్రపం చంలో విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కా రాలు చూసే ఆవిష్కర్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. చిన్న వయసు లోనే సృజనాత్మక ఆలోచనలకు పదను పెట్టి నమూనాల రూపంలో అవిష్కరించేలా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టీఎస్ఐసీ), విద్యాశాఖ సంయుక్తంగా ఇన్నోవేషన్ ఛాలెంజ్‌ను నిర్వహిస్తున్నాయి. పాఠశాల స్థాయి నుంచే నూతన అవిష్కరణలపై ఆసక్తి పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కాగా తెలంగాణ ఫ్యూచర్ ఇన్నోవేటర్స్ ఛాలెంజ్ (టీఎస్ఐసీ, 1.0)లో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాల్లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన వచ్చు. రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యను గుర్తించి దానికి వినూత్న పరిష్కారాన్ని సూచించే నమూనాను రూపొందించాలి. సమస్య ను గుర్తించడం నుంచి పరిష్కారాన్ని ఆచరణలో చూపించడం వరకు విద్యార్థుల ఆలోచనా సామర్థ్యానికి ఈ కార్యక్రమం పరీక్షగా నిలువనుంది.

బృందాలుగానూ..

విద్యార్థులు వ్యక్తిగతంగా.. లేదంటే ముగ్గురు సభ్యుల బృందంగా ప్రాజెక్టులను రూపొందించుకోవచ్చు. తెలంగాణ.డీవోడీఈఎంఐటీఆర్ఏ.ఓఆర్‌జీ వెబ్‌సైట్‌లో నవంబరు 6 వరకు వివరాలు నమోదు చేసుకునే అవ కాశం ఉంది. విద్యార్థి గుర్తింపు సంఖ్య పెన్ ఆధా రంగా లాగిన్ అయి సమస్య, దానికి సూచించే పరిష్కారం వివరాలను సమర్పించాలి. ప్రాజెక్టు నమూనా చిత్రం, చిన్న వీడియోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కాగా రాష్ట్ర కమిటీ ప్రతిపాదనలను పరిశీలించి ప్రతి జిల్లా నుంచి 30 ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేస్తుంది. వాటిని జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రదర్శించాల్సి ఉంటుంది. ఇందులో అత్యుత్తమంగా నిలిచిన మూడు నమూ నాలకు అవార్డులు అందిస్తారు. ప్రథమ, ద్వితీయ స్థానా ల్లో నిలిచిన ప్రాజెక్టుల విద్యార్థులకు నిపుణులను మార్గద ర్శకులు (మెంటార్లు) నియమిస్తారు. వారి సహకారం తో ప్రాజెక్టులను మరింత అభివృద్ధి చేసి హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించే అవకాశం కల్పిస్తారు. అక్కడ ఉత్తమంగా నిలిచే ఆవిష్కరణలకు అవార్డులు అందిస్తారు.



ఘనంగా కుల్కచర్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేర్ రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మందిపాల్ వెంకట్



చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 01 : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేర్ రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మందిపాల్ వెంకట్,చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య పాల్గొని షేర్ రామ్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.షేర్ రామ్ రెడ్డి రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా ఉంటూ,పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ నాయకులు,కార్యకర్తలతో కలిసిమెలిసి ముందుకు సాగుతున్నారని అన్నారు.ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ,పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ఆయన ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ జన్మదిన వేడుకల్లో చౌడపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య,చౌడాపూర్ మండల ప్రజా జ్యోతి రిపోర్టర్ జోగు శ్రీనివాస్,మొగుళ్ళపల్లి వెంకటయ్య,గణేష్ మరియు పలువురు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని షేర్ రామ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

పోలీస్ సైరన్‌కు భయపడి పరుగులు తీసి..

మొయినాబాద్: స్నేహితుడి బర్త్‌డే సందర్భంగా చేసుకున్న పార్టీ ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్‌కు చెందిన మోక్ష సాయిచరణ్ (19), నగరంలోని బల్కంపేటకు చెందిన యశ్వంత్ (20) మొయినాబాద్‌లోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నారు. శుక్రవారం వీరితోపాటు చదివే స్నేహితుడి పుట్టినరోజు ఉండడంతో పది మంది కలిసి మొయినాబాద్‌లో బర్త్‌డే పార్టీ చేశారు. అనంతరం మద్యం పార్టీ చేసుకోవడానికి బాటిళ్లు తీసుకుని పెద్దమంగళారం రోడ్డులోని పద్మావతి ఫంక్షన్‌హాల్ వెనుకవైపునకు వెళ్లారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పోలీస్ పెట్రోలింగ్ వాహనం సైరన్ వేసుకుంటూ వెళ్లడంతో విద్యార్థులు భయపడి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి పరుగులు తీశారు. అక్కడ రైతు అడవి పందుల నుంచి కాపాడుకోవాలని వరిచేను చుట్టూ ఓ వైరుతో కంచె వేసి దానికి కరెంట్ షాక్ పెట్టాడు. ప్రమాదవశాత్తు ఆ తీగలకు తగిలి విద్యుదాఘాతంతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు విద్యార్థుల మృతితో కళాశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా ప్రమాద స్థలాన్ని శనివారం ఉదయం చిలుకూరు సెక్షన్ విద్యుత్ ఏఈ శివరామకృష్ణ పరిశీలించారు.

నీటి కోసం స్ఫూర్తిగా నిలిచిన..

ఆదర్శ నగర్ కాలనీ వాసులు

జహీరాబాద్ : ఎల్-నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తనున్న తీవ్ర నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీవాసులు ఆదర్శంగా నిలిచారు. నీటి వృథా నివారణే లక్ష్యంగా ఆదివారం కాలనీలో స్వచ్ఛందంగా ఇంటింటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండే కాలనీవాసులు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎల్-నినో వల్ల వచ్చే ఏడాది వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉందని వివరించారు. నీటిని పొదుపుగా వాడటం, పైపుల లీకేజీలను అరికట్టడం, ఇంకుడు గుంతలు తవ్వడం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మమ్మద్ యూనివర్స్ , వైస్ చైర్మన్ శిరీష రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఆదర్శనగర్ వాసులు చేపట్టిన ఈ కార్యక్రమం పట్టణంలోని అన్ని కాలనీలకు ఆదర్శమని, మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంట్లో నీటి పొదుపు పాటిస్తామని ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన వెంకట్ రెడ్డి, సూర్ రెడ్డి, సుభాష్ రావు, యోగా గురువు నారాయణరెడ్డి, దత్తాత్రేయ రెడ్డి, శంకరప్ప పాటిల్, పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు అరుణ్ కుమార్, జహంగీర్, నర్సింలు, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, రాములు, హన్మ గౌడ్, గోపాల్, మల్లికార్జున్, ప్రభాకర్, నవీన, శివరాజ్, శంకర్, లింగన్నతో పాటు మహిళా ప్రతినిధులు, యోగా సమితి సభ్యులు, వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో రూ.60 లక్షల నకిలీ నోట్లు పట్టివేత!

హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా నకిలీ కరెన్సీ నోట్లు పట్టుబడటం కలకలం రేపింది. రైలు ద్వారా తరలిస్తున్న రూ.60 లక్షల విలువైన నకిలీ నోట్లను రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో రాజస్థాన్‌లోని బికనీర్ ప్రాంతానికి చెందిన శివరతన్ మహియాను అరెస్ట్ చేశారు.

జైపూర్ నుంచి ముంబయికి తరలింపు

పోలీసుల వివరాల ప్రకారం.. అక్టోబర్ 28న జైపూర్ రైల్వేస్టేషన్‌లో ఓం ప్రకాశ్ అనే వ్యక్తి నకిలీ కరెన్సీ ఉన్న బ్యాగును శివరతన్ మహియాకు అందజేశాడు. ఆ బ్యాగును ముంబయిలోని ఓ వ్యక్తికి అప్పగించాలని సూచించాడు. ఈ పని పూర్తి చేసినందుకు రూ.2.20 లక్షలు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

రైలు ప్రయాణంలో పట్టుబడ్డ నిందితుడు

ఒప్పందం ప్రకారం శివరతన్ మైసూరు ఎక్స్‌ప్రెస్‌లో కాచిగూడకు చేరుకున్నాడు. అనంతరం అక్టోబర్ 31న ముంబయి ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ జనరల్ కోచ్‌లో ప్రయాణిస్తుండగా రైల్వే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల్లో అతడి వద్ద ఉన్న బ్యాగులో రూ.60 లక్షల విలువైన నకిలీ కరెన్సీ నోట్లు లభించడంతో స్వాధీనం చేసుకున్నారు.

ప్రధాన నిందితుడి కోసం గాలింపు

ఈ వ్యవహారంలో కీలకంగా భావిస్తున్న ఓం ప్రకాశ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతడిపై రాజస్థాన్‌లో గతంలోనూ క్రిమినల్ కేసులు నమోదైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. నకిలీ నోట్ల మూలం, వాటిని ఎక్కడ తయారు చేశారు, ముంబయిలో ఎవరికి అందించాల్సి ఉంది అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న ఓం ప్రకాశ్ కోసం

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com